www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -321 బుధవారం 5 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఎస్సీ వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నాం



- ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి,
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.(గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు.

మిగతా 2లో...

# కులగణనకు కేబినేట్ ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వస్తుందని వెల్లడి
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రాసెస్
- కేటినేట్ భేటీలో సిఎం రేవంత్ రెడ్డి కామెంట్స్





హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి,
తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు

మిగతా 2లో...

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

- వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
- మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

వాషింగ్టన్ ఫిబ్రవరి 04ప్రజావినికిడి,
అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు.

మిగతాది 2లో...



# పేదరిక నిర్మూలనే ఎన్డీయే లక్ష్యం



- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ లో ప్రధాని మోదీ
- గతంలో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలు చేరేవిరాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసం నింపిందీ
- గత ప్రభుత్వాలపై విమర్శనాస్త్రాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 04ప్రజావినికిడి,
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. “గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం.

మిగతా 2లో

# పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు



# ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం

- వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్
- 2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి
- బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్



# బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా కె.పి. వివేకానంద, సత్యవతి రాథోడ్

- శాసన సభలో విప్‌గా కె.పి. వివేకానంద గౌడ్
- మండలిలో విప్‌గా సత్యవతి రాథోడ్
- సభాపతికి నియామక పత్రాలు అందజేత





# పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలకు నోటీసులు

## సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు.అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

# కులగణనకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిష్యత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ విప్‌లుగా

# సత్యవతిరాథోడ్, కేపీ వివేకానంద్

### ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా మళ్లీ సత్యవతి.?



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, రాష్ట్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌లుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌లు నియమితులయ్యారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ వారికి ఈ బాధ్యతలు అప్పగించారు. వారి నియామక పత్రాలను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ.. తనను విప్‌గా ప్రకటించి కేసీఆర్ తనపై మరింత బాధ్యత పెంచారన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కేసీఆర్, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పూర్తి నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తానని, ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆంకాక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఇక మరోనెల రోజుల్లో సత్యవతి రాథోడ్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగుస్తున్న నేప?ధ్యంలో ఆమెను విప్‌గా ఎంపిక చేయడంతో ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మళ్లీ ఆమెనే నియమించనున్నట్లు తెలుస్తోంది.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

# పేదరిక నిర్మూలనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. నా ప్రభుత్వాన్ని మూడోసారి కూడా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానంటూ మోదీ తన ప్రసంగం ప్రారంభించారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని అన్నారు. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ధ్యేయమనిచెప్పారు. వికసిత్ భారత్ సాధనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, ఈ క్రమంలో మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సి ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గత యూపీఏ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. "గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం.

కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో లక్షల కోట్ల అవినీతి అంటూ రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతికి పాల్పడతారు. ఎన్డీయే ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించింది. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడం వల్ల ప్రజలు లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వల్ల రోగులకు ఎంతో మేలు జరిగింది. ప్రజలకు రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చాం. మేం అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది... మేం వచ్చాక ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. ఎల్ఈడీ బల్బులును ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు రూ.20 వేల కోట్లు ఆదా అయ్యాయి. గతంలో న్యూస్ పేపర్ల చూస్తే అవినీతి వార్తలు ఉండేవి... మా హయంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించడంలేదు. ప్రజల డబ్బును దేశాభివృద్ధికి వినియోగిస్తున్నాం. వరల్డ్ గేమింగ్ క్యాపిటల్ గా భారత్ రూపుదిద్దుకుంటోంది. మా పాలన బాగుండడం వల్లే మళ్లీ మళ్లీ గెలుస్తున్నాం. హర్యానాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం... మహారాష్ట్రలోనూ అధికారం నిలబెట్టుకున్నాం" అని మోదీ వివరించారు.

# ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సానుకూలం

**వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్న కేటీఆర్**

**2001 నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టతతోనే ఉందని వెల్లడి**

**బీసీల విషయంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్**



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ సానుకూలంగా ఉందని, ప్రభుత్వం నిర్ణయాన్ని తాము సమర్థిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్గీకరణకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని ఆయన వెల్లడించారు. 2001 సంవత్సరం నుంచి తమ పార్టీ ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరితోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరొక అస్థిత్వ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మంద కృష్ణ మాదిగను గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్, ఇతర సంఘాలకు కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఉన్న నిజాయతీని గుర్తించాం కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మద్దతు ఇచ్చామని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటంలో అమరులైన కుటుంబాలను కేసీఆర్ ఆదుకున్నారని తెలిపారు.

శాసనసభ నుండి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

బీసీల విషయంలో ప్రభుత్వ వైఖరి సరికాదంటూ బీఆర్ఎస్ శాసనసభ నుంచి వాకౌట్ చేసింది. బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు

**మూడ్రోజులుగా బెదిరింపు కాల్స్**

**తనిఖీలు నిర్వహించి బాంబు లేదని గుర్తించిన పోలీసులు**

**నిందితుడిని అదుపులోకి పోలీసులు**



తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు. ఈ ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ ఎందుకు చేశాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మూడు రోజులుగా ఫోన్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని సయ్యద్ మీర్ మొహమూద్ అలీ (22)గా గుర్తించారు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 5 ఫిబ్రవరి 2025

# విభిన్న రంగాల బలోపేతం ద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చేలా కేంద్ర బడ్జెట్..

## దేశం ప్రథమం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం..బిజెపి మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..

బడ్జెట్ ను చూసి గతి తప్పిన ప్రతిపక్షాలు మతి తప్పి మాట్లాడుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీల అమలుపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి..

బిజెపి సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి..పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బోయ అశోక్ నిలదీత..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మంగళవారం రోజు కొందుర్గు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు గుండేటి శివారెడ్డి,కొమరబండ శ్రీశైలం,పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, బోయ అశోక్,చెక్కల శ్రీను,రఘునాథ్ రెడ్డి, ఎర్ర రవి, రామచంద్రయ్య, సత్తయ్య,శివరాములు గౌడ్,నరసింహ తదితరులు పాల్గొని మీడియాను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీ నాడు ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ వరుసగా 8వ సారి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 పేదలు, అణగారిన వర్గాలు, రైతులు,మహిళలు, యువకులు అందరికీ ఎంతో మేలు చేసే విధంగా ఉందని అన్నారు.

ముఖ్యంగా వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షలకు పెంచడం ద్వారా వేతన జీవులకు భారీ ఊరట కలిగిందని అన్నారు.గిగ్,ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి ఉచిత బీమా సదుపాయం కల్పించడం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తుందని అన్నారు.

భారత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్లో 1.45 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం అనేక సంస్కరణలు తీసుకురానుందని అన్నారు. దీనికిగాను కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిందని, వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాలలో దిగుబడి పెంచే విధంగా ప్రధానమంత్రి ధన-ధాన్ కృషి యోజన పథకం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామం



అన్నారు. అధిక దిగుబడి నిచ్చే చీడపీడలను తట్టుకునే కొత్త వంగడాలను అభివృద్ధి చేసేందుకు జాతీయ కమిషన్ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గతంలో ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా కిసాన్ సమ్మాన్ నిధికి 60 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతుల ఖాతాలను ప్రతి సంవత్సరం 10,000/- రూపాయలు రైతు పెట్టుబడికి జమ చేయనున్నారు.దేశంలోని 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ యోజన ద్వారా బ్రాడ్బండ్ సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానుందని అన్నారు.ఈ సంవత్సరం పదివేల మెడికల్ సీట్లు పెంచుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో 75 వేల మెడికల్ సీట్ల పెంపు ఉంటుందన్నారు.ఎస్సీ,ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు రెండు కోట్ల వరకు ఋణ సదుపాయం ఏర్పాటు చేయనందుని అన్నారు.

స్టార్ట్ అప్ కంపెనీలకు 10 కోట్లుగా ఉన్న ఋణాలు 20 కోట్లకు పెంచడం జరిగిందన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఎఫ్డీ లపై వచ్చే ఆదాయానికి టాక్స్ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు.గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ఈ దేశం యొక్క ప్రగతిని సూచిస్తున్నాయి.ప్రజా సంక్షేమం పట్టని ప్రతిపక్షాలు, అభివృద్ధిని ఆకాంక్షించని పార్టీలు ఈ దేశంలో తమ మనుగడలేదని భావించి ఇటీవల ప్రకటించిన బడ్జెట్ పై నోరు పారేసుకుంటున్నాయి.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఏడాది కాలంలోనే తన నిజస్వరూపాన్ని బహిర్గతం చేసింది, కాంగ్రెస్ అసమర్ధ పాలనలో అన్ని రంగాలలో తెలంగాణ అవస్థలు పడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ను వ్యతిరేకిస్తుంది. తమ గ్యారెంటీలపై నమ్మకం ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఇంతటి అద్భుతమైన బడ్జెట్ను ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ మార్కండేయ స్వామి 47వ,వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి..



ప్రజావినికిడి,(గట్టుప్పల్):ఫిబ్రవరి 5,
ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ని శ్రీ మార్కండేయ స్వామి దేవస్థానంలో నిర్వహించే 47వ వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ,గట్టుప్పల మండలం బీఆర్ఎస్ యువ నాయకులు చెరిపల్లి నాగేష్ అన్నారు.ఆలయంలో తెల్లవారుజామున 5 గంటల నుండి రథోత్సవం అదేవిధంగా గ్రామ పురవీధుల నుండి స్వామివారి ఊరేగింపులో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఎంతో వైభవంగా నిర్వహించబోయే వార్షిక బ్రహ్మోత్సవాలను గ్రామ ప్రజలే కాక చుట్టుపక్కల గ్రామల నుండి వేలాది మంది తరలివస్తారని పేర్కొన్నారు.అదేవిధంగా బుధవారం రోజున సాయంత్రం 7 గంటలకు ధోపోత్సవం అదేవిధంగా గురువారం తెల్లవారుజామున 5:00కి అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మంగళవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పుట్టినరోజు వేడుకలు డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ నివాసం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్పొరేటర్ పుట్టినరోజు పురస్కరించుకొని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై గౌరవ కార్పొరేటర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలు మీ అందరి సమక్షంలో జరుపుకున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలందరూ పండగ చేసుకుంటే కాంగ్రెస్ కు కడుపుబ్బింది..!

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..

**షాద్ నగర్ లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..**

**బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రజలు అందరూ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ పండుగ చేసుకుంటూ ఉంటే ఇది చూసి కాంగ్రెస్ పార్టీకి కడుపు ఉబ్బిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య విమర్శించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అందే బాబయ్య రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సామాన్యులకు పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ బడ్జెట్ ప్లాన్ చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళ్ళు మండుతున్నాయని, కడుపు ఉబ్బిపోతుందని ఎద్దేవా చేశారు. రైతాంగానికి సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేసే బడ్జెట్ చూసి ఈర్ష చెందుతున్నారని అన్నారు.ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న రైతులకు సామాన్య ప్రజలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరడం లేదా అని అందె బాబయ్య ప్రశ్నించారు. 2014 నుండి ఇప్పటివరకు ప్రధాని మోడీ పాలన చూసి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు.అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిన బడ్జెట్ ఇదని అన్నారు. పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ మాట్లాడుతూ,2014 ముందు దేశం ఎన్నో అప్పుల్లో కూరుకుపోయిందని ప్రధాని మోడీ వచ్చాక వరుసగా మూడు దఫాలుగా అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఇది చూసి ఓర్వలేక కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారని అన్నారు. బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ మాట్లాడుతూ,

సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్చలం మురళి గారు,పిట్టల సురేష్,జంబుల నరసింహులు,మంగ విజయ్,మల్చలం రాము,గట్టోజు విజయ్, శ్రీనాథ్,రామకృష్ణ మణికంఠ,ఆంజనేయులు,రవి నాయక్,నందు,వెంకటేశ్,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కులగణన సర్వే పెట్టి చేతులు దులుపుకుంటే ఎలా?

## సభలో ప్రభుత్వాన్ని నిలదీసిన కూనంనేని



హైదరాబాద్,హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, కులగణనపై అసెంబ్లీలో చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సీపీఎం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారు..దీని ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదని చెప్పారు. ఒక పనిచేస్తే విమర్శలు సాధారణమని అన్నారు. సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగమో తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు ఇస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన జాబితాను గ్రామాల్లో పెట్టి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలి. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చకూడదన్నారు. ఒక్కరోజులో హడావిడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉంటది. సర్వేను సభలో పెట్టారు దీని ఉద్దేశం ఏంటి.?. బీసీ రిజర్వేషన్లు పెంచుతారా లేదా..పెంచితే ఎంత. లేకపోతే ఈ సర్వే కాగితాలకే పరిమితమవుతుంది. 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రీం చెప్పింది. జడ్జిమెంట్ కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా?. కామారెడ్డి లో 44 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఎంత పెంచినా ప్రాక్టికల్ గా ఉండాలి. ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దు. బీసీ, ఎస్సీలకు ఉన్న మేధస్సు, పనితనం ఎవరికీ లేదు. నైపుణ్యం ఎక్కువున్న వాళ్లలో బీసీలే ఎక్కువ. నేర్పరితనం ఉన్నవాళ్లను కులంపేరుతో బంధించారు. గ్రామంలో ఒకరికి ఉద్యోగం వస్తే వందల మందిని ప్రభావితం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కులగణన ప్రయత్నం ఎప్పుడు జరగలేదు అని కూనంనేని అన్నారు.

-----------------

# కులగణన సర్వేల లెక్కల్లో పొంతన లేదు

**జనాభాను తక్కువ చేసి చూపారన్న విపక్షాలు**

**సర్వే తీర్మానంతో సరిపోదన్న బిఆర్ఎస్, బిజెపి**

**సమగ్రత లేదన్న శ్రీనివాసయాదవ్, పాయల శంకర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కులగణన సర్వేపై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని భారాస నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 'గత 15 ఏళ్లలో బీసీ జనాభా అంతగా పెరగలేదని, ఎస్సీ, ముస్లింల జనాభా తగ్గినట్లు సర్వే నివేదిక చెబుతోంది. జీహెచ్ఎంసీలో 30 శాతం కూడా సర్వేలో పాల్గొనలేదు. అంతేకాకుండా చాలామంది వివరాలు చెప్పలేదు. కేవలం సర్వే చేయించి, తీర్మానం చేస్తే సరిపోదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలి. ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడించాలి. సర్వేలో 56 అంశాలు ప్రస్తావించారు. అందుకే చాలా మంది వివరాలు చెప్పలేదు. ఫార్మాట్ మార్చి మరోసారి సర్వే చేయించాలి. సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తలసాని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు



పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. 'ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోంది. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. గెలుపు అవకాశాలు లేని స్థానాలకు బీసీలను పరిమితం చేస్తున్నారు. కులసంఘాల భవనాలకు స్థలం కేటాయింపులోనూ బీసీలకు అన్యాయం జరుగుతోంది. హైదరాబాద్కు 60 కిలోమీటర్ల దూరంలో బీసీ సంఘాల భవనాలకు స్థలం కేటాయిస్తున్నారు. అగ్రవర్ణాల వారి కులసంఘాల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లో కేటాయించారు. బలహీనవర్గాల విషయంలో కేవలం తీర్మానాలు చేసి వదిలేస్తున్నారు. ఈ సర్వేలో హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదాలు సృష్టించారు. కోర్టుల్లో కేసులు వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపును జాప్యం చేయాలని చూస్తున్నారు. కోర్టుల పేరు చెప్పి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పెంపును పక్కకు పెడుతోంది' అని ఆరోపించారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా..



**చౌదర్ గూడ నుండి ఇతర గ్రామాలకు తరలిస్తున్న అక్రమ మట్టి అక్రమార్కులు..**
**రెవిన్యూ అధికారులు తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి..**




ప్రజావినికిడి,(శంషాబాద్):ఫిబ్రవరి 04,శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ గ్రామంలో ఎర్ర మట్టి ని రాత్రికి రాత్రే ఎర్ర మట్టిని తీసుకెళ్లి జుకల్ గ్రామ నివాసి జూకల్ గ్రామ పక్కన పొలంలో డంపింగ్ చేయడం జరిగింది.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా అక్రమ దారుడు మట్టిని తరలిస్తూ,అత గాడి వ్యాపారం మూడు పువ్వుల ఆరు కాయలుగా లాభం అర్జిస్తూ యేదేచ్చగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెవిన్యూ అధికారులు సిబ్బంది మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు కో కొల్లలుగా వినిపిస్తున్నాయి శంషాబాద్ మండల కేంద్రం
చౌదర్ గూడ గ్రామ రెవిన్యూలో సర్వే నంబర్ 220,221 లో సుమారుగా అసైన్డ్ ల్యాండ్ 150 ఎకరాముల పొలం ఉన్నది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం పేదలకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది.భూమి పొందిన రైతులు కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేశారు. ఈ భూములు ఎర్రమట్టితో నిండి ఉన్నాయి మార్కెట్లో ఎర్ర మట్టికి విపరీతమైన డిమాండ్ ఉండడంతో అతగాడి కన్ను ఇక్కడ పడింది ఎర్ర మట్టితో వ్యాపారం సాగిస్తూ ఎర్రమట్టిపై కన్నేసిన మట్టి మాఫియా అసైన్డ్ రైతులకు కాసుల ఆశ చూపారు రైతులు కాసుల కోసం చేతులు కలిపారు.ఇంకేముంది వెంటనే జెసిబి లతో రంగంలోకి దిగి పెద్ద ఎత్తున ఎర్రమట్టి తవ్వకాలను ప్రారంభించసాగాడు. అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా పై వెంటనే రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నారు.

# మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫోటో లేదు

**ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది -హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు



చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

# మూడు శాసనసభా కమిటీలకు ఛైర్మన్ల నియామకం

**ఉత్తర్వులు జారీచేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి,
ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్‌లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ÷నాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ÷నాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మంది చొప్పున, 58 మంది శాసనమండలి సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున మూడు కమిటీల్లో నియమించారు.

---------------------

# చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

**కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు**

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య



సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్‌ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# బంగారం ధరలకు రెక్కలు

**ట్రంప నిర్ణయాలతో అంతర్జాతీయ ప్రభావం**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, మెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, బంగారం ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లు ప్రకటించిన ట్రంప్ .. తదుపరి మెక్సికోకు మాత్రం విరామం కల్పించారు. అమెరికా వస్తువులపై పన్ను విధిస్తామని కెనడా ప్రకటించగా, చైనా కూడా ప్రతిస్పందించనున్న నేపథ్యంలో సోమవారం అమెరికా సహా ప్రపంచవ్యాప్త స్టాక్‌మార్కెట్లు నష్టపోయాయి. అనిశ్చితి పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసా ఇచ్చే పసిడిపైకి పెట్టుబడులు మళ్లడంతో అంతర్జాతీయ విపణిలో పుత్తడి ధర కొండెక్కింది. డాలర్ విలువ రూ.87.11కు చేరినందున, దేశీయంగా బంగారం ధర పెరుగుదల మరింత అధికంగా కనపడుతోంది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు/999 స్వచ్ఛత) బంగారం ధర తొలిసారిగా సోమవారం రూ.86,000ను తాకింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాముల) ధర 2,829.57 డాలర్లకు చేరడం ఇందుకు నేపథ్యం. అయితే తదుపరి కొంత లాభాల స్వీకరణతో రాత్రి 11.30 గంటల సమయానికి ఔన్సు బంగారం ధర 2820 డాలర్లకు దిగి రావడంతో, హైదరాబాద్ బులియన్ విపణిలోనూ రూ.85,880 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది కూడా ఇప్పటివరకు బంగారానికి గరిష్ఠస్థాయే. జనవరి 30న తొలిసారిగా 10 గ్రా.మేలిమి బంగారం ధర రూ.84,000కు, మరుసటిరోజు రూ.85,000ను తాకగా, సోమవారం రూ.86,000కు చేరడంతో కొనుగోలుదార్లు బెంబేలెత్తుతున్నారు. కిలో వెండి ధర రూ.96,400 వద్ద ఉంది.

# చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు

హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, ప్రయాణికులకు దక్షిమ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే చర్లపల్లి నుంచి పలు రైళ్లు నడుస్తుండగా.. త్వరలో ఎంఎంటీఎస్ సర్వీస్ లను మరింత పెంచనున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ప్రకటించారు. ప్రస్తుతం చర్లపల్లి నుంచి ఒక ఎంఎంటీస్ నడుస్తుండగా.. మరో 4, 5 నెలల్లో ఈ సర్వీసులను మరిన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ - గుంటూరు మార్గంలో డబ్లింగ్ పూర్తయితే మరికొన్ని రైళ్లు నడిపే వెసులుబాటు ఉంటుందని, మరో పక్క ఎక్స్ ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచేందుకు పనులు సాగుతున్నాయని తెలిపారు. రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో 10 జతల రైళ్లను తరలించనున్నామని తెలిపారు. ఈ రైళ్లకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులుంటాయన్నారు. హైదరాబాద్ స్టేషన్, కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులతో తలెత్తే ఒత్తిడిని తగ్గించేందుకు మరిన్ని



రైళ్లను చర్లపల్లి నుంచి నడపాలని నిర్ణయించామని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు నడుపుతామని స్పష్టం చేశారు. చార్మినార్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ లను మార్చి నుంచి నడుపుతామని, మే నెలాఖరుకల్లా మరో 8 జతల రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైన్ చెప్పారు. ఘట్ కేసర్ - యాదాద్రి ఎంఎంటీఎస్ లైన్ కోసం రూ.650 కోట్లు ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధం చేశామని జైన్ అన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందని తెలిపారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి యాదగిరిగుట్టకు కొత్తగా మూడో లైను వేయాల్సి ఉంది. ఇది పూర్తయితే కేవలం రూ.20 ఛార్జీతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ఇక రాష్ట్రంలో చేపట్టిన అమృత్ స్టేషన్ల అభివృద్ధి పనులు వచ్చే ఏడాది చివరి వరకు పూర్తవుతాయన్నారు. పింక్ బుక్ ను పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టకపోవడంతో రైల్వే బడ్జెట్ కేటాయింపుల వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని జైన్ చెప్పారు. ప్రాజెక్టులు, సర్వేలు, డీపీఆర్ లు, సౌకర్యాలు వంటి అంశాలన్నీ పింక్ బుక్ లోనే ఉంటాయన్నారు. ఇక ఈసారి రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు భారీగానే కేటాయింపులున్నాయి. ఏపీకి రూ.9.417 కోట్లు, తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

# 3% ఉన్న మాలలకు 5% రిజర్వేషన్లు తగదు

**మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు కొంగర శంకర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్ అందించిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు కొంగరి శంకర్‌మాదిగ ధన్యవాదాలు తెలిపారు. నివేదికను సవరించాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించగా తెలంగాణలో మాదిగ జనాభా 9.9శాతం ఉందని తేలిందని, ఇప్పుడు దాదాపు 10 శాతం ఉన్నారని తెలిపారు. అయినా మాదిగలకు 9శాతాన్ని కేటాయించడం అన్యాయమని అన్నారు. కేవలం 3శాతం ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. మాదిగలకు 11శాతం రిజర్వేషన్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

## రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిలీ ఫిబ్రవరి 4 ప్రజావినికిడి,
సరిహద్దులో చైనా దురాక్రమణ అంటూ..లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్- చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్-చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 'చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు' అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీచేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# యధాతథంగా పాతపన్ను విధానం

## రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4 ప్రజావినికిడి,
యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

## త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి దిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

# నేనే మిమ్ములను కలుసుకుంటా

### నన్ను కలిసేందుకు ఎవరూ రావద్దు అభిమానులకు నటుడు జూనియర్ ఎన్టీఆర్ వినతి



ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమకు ఎన్టీఆర్ (జె÷ఎఖీ) కృతజ్ఞతలు తెలిపారు. తనను కలుసుకోవడానికి పాదయాత్రల్లాంటివి చేయొద్దని వారికి విజ్ఞప్తి చేశారు. వారి ఆనందమే కాదు సంక్షేమం కూడా తనకు ముఖ్యమన్నారు. తనను కలుసుకోవాలని ఎదురుచూస్తున్న అభిమానుల ఆసక్తిని అర్థం చేసుకుని.. త్వరలో వారి కోసం ఓ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ సమావేశానికి సంబంధించి పోలీసుల అనుమతి, అధికారులతో సమన్వయం, శాంతి భద్రతల సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, అప్పటి వరకు అభిమానులు ఓపికగా ఉండాలని ఎన్టీఆర్ కోరారు. సంబంధిత స్టేట్‌మెంట్‌ను ఎన్టీఆర్ టీమ్ విడుదల చేసింది. కుప్పం నుంచి పాదయాత్ర చేసి హైదరాబాద్‌లో పలువురు ఫ్యాన్స్ ఎన్టీఆర్‌ను ఇటీవల కలిసిన సంగతి తెలిసిందే. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో గతేడాది విజయాన్ని అందుకున్న ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2'తో బిజీగా ఉన్నారు. ఇందులో హృతిక్ రోషన్ మరో హీరో. 'కేజీయఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ ఇప్పటికే ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ యాక్షన్ మూవీకి 'ఎంటర్ ది డ్రాగన్', 'ఎన్టీఆర్ ది డ్రాగన్' లాంటి పేర్లను టైటిల్‌గా పెట్టే ఆలోచనలో చిత్ర బృందం ఉందని ఇటీవల వార్తలొచ్చాయి. ఇందులో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా ఎంపికైనట్టు సమాచారం. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# తిరుమలలో వైభవంగా రథసప్తమి : స్వతవాహనసేవల్లో అనుగ్రహించిన శ్రీవారు

తిరుమల, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగాయి. దేవదేవుడిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు రతలి వచ్చారు. వామన సేవల్లో పాల్గొన్నారు. మాడవీధులు గోవింద నామస్మరణతో మారుమోగాయి. రథసప్తమి సందర్భంగా శ్రీనివాసుడు సప్తవాహనాల్లో భక్తులను అనుగ్రహించారు. సూర్యజయంతి సందర్భంగా సూర్యప్రభ వాహనంతో మొదలై చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చందప్రభ వాహనాలపై ఒకేరోజు స్వామివారు అనుగ్రహించారు. అందుకే ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఏడు వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరింపచేశాడు. ఈ వాహన సేవను తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యప్రభ వాహనంలో ఉండే స్వామిని దర్శించుకుంటే సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయి. సూర్యప్రభ వాహనం తర్వాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్న శేషవాహనంపై శ్రీవారి చిద్విలాసాన్ని చూసి తరించారు భక్తులు. చిన్న శేషుడిని నాగలోకానికి రాజుగా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయం అనుసరించి భగవంతుడు శేషి..ఈ ప్రపంచం శేషభూతం అని అర్థం. చిన్నశేష వాహనంపై శ్రీవారిని దర్శించుకుంటే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని భక్తుల విశ్వాసం



రథ సప్తమి ఉత్సవాల్లో భాగంగా సూర్యప్రభ, చిన్న శేష వాహనం తర్వాత గరుడ వాహనంపై దర్శన మిచ్చారు మలయప్ప స్వామివారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గరుడవాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారు భక్తులు. జ్ఞానవైరాగ్యానికి రూపం అయిన రెక్కలతో విహరించే గరుడుడిపై కొలువైన మలయప్పస్వామిని దర్శించుకుంటే సకలపాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగో వాహనసేవ హనుమంత వాహనం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకూ మలయప్పస్వామి హనుమంతవాహనంపై మాడవీధుల్లో విహరించారు. భక్తులలో అగ్రగణ్యుడు అయిన ఆంజనేయుడు చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధి. హనుమంతవాహనంపై విహరించే మలయప్పస్వామి దర్శనం సకల భయాలను రూపుమాపి, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. రథసప్తమి సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుండి 3 గంటల మధ్య చక్రస్నానం వైభవంగా జరిగింది.శ్రీ వరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామిపుష్కరిణిలో చక్రత్తాళ్వార్లకు పాలు, పెరుగు, నెయ్యి, తెనె, చందనంతో అర్చకులు అభిషేకం నిర్వహించారు.ఈ వాహన సేవల్లో ఇక్ష జె శ్యామల రావు, అదనపు ఇక్ష సిహెచ్ వెంకయ్య చౌదరి, ఏఇక్ష శ్రీ వి వీరబ్రహ్మం, పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, నన్నపనేని సదాశివరావు, జి.భానుప్రకాష్ రెడ్డి, ఇంఛార్జి అ÷ూక్ష మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ సెంటర్ మాకివ్వండి

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లోకేశ్ వినతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, బడ్జెట్‌లో ప్రకటించిన 'ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్'ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి లోకేశ్.. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. కృత్రిమ మేధ (ఏఐ)తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్రం చేయూతనివ్వాలని విన్నవించారు. విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేసే డేటా సిటీకి సహకరించాలని కోరారు. మంగళవారమిక్కడ రైల్ భవన్‌లో కేంద్ర మంత్రితో సమావేశమయ్యారు. ఆయన్ను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించారు. రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, నూతన పాలసీల గురించి కేంద్ర మంత్రికి వివరించారు. ఏఐ విప్లవంతో డేటా సిటీలకు పెద్దఎత్తున డిమాండ్ రాబోతోందని.. కృత్రిమ మేధ రంగంలో వస్తున్న అవకాశాలను



అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక పాలసీల రూపకల్పన, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుంచి అనుమతులు సులభతరం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. 'డేటా సిటీలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుతో ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి. 2047కి 30 ట్రిలియన్ డాలర్లకు దేశ ఆర్థిక వ్యవస్థ చేరాలన్నది ప్రధాని మోదీ లక్ష్యం. కేంద్ర సహకారంతో ఏఐ రంగంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని వికసిత్ భారత్ లక్ష్యంలో ఏపీ భాగస్వామి అవుతుంది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుకు కేంద్రం సహకరించాలి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు త్వరితగతిన అనుమతులు ఇవ్వడమే కాకుండా.. ప్రాజెక్టులు త్వరితగతిన ఏర్పాటయ్యేవిధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు చర్యలు తీసుకుంటున్నాం' అని లోకేశ్ తెలిపారు. కాగా.. మంగళగిరిలో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారని.. మానవతా దృక్పథంతో ఆ భూములను రాష్ట్రప్రభుత్వానికి కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. వారికి అక్కడ శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తామని చెప్పారు.
కలిసికట్టుగా ఉండడం వల్లే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోగలిగామని, రాష్ట్రప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని లోకేశ్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 7 నెలల్లోనే సమష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్‌కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ సహా అనే సమస్యలు పరిష్కారం కావడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని చెప్పారు.

# రతన్ టాటా స్నేహితుడు శంతను నాయుడుకు టాటా మోటార్స్‌లో కీలక పదవి

**చివరి దశలో రతన్ టాటా కేర్ టేకర్‌గ్గా వ్యవహరించిన శంతను నాయుడు**

**టాటా మోటార్స్‌లో స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ జనరల్ మేనేజర్‌గా నియామకం**

**ఇప్పుడు నేనూ నా తండ్రిలా నడిచొచ్చే రోజులు వచ్చాయని పోస్ట్**








ఫిబ్రవరి 4 ప్రజావినికిడి, దివంగత రతన్ టాటా యువ స్నేహితుడు శంతను నాయుడుకు టాటా మోటార్స్‌లో కీలక పదవి లభించింది. రతన్ టాటా చివరి దశలో కేర్ టేకర్‌గా శంతను నాయుడు వ్యవహరించారు. టాటా మోటార్స్‌లో స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్‌కు జనరల్ మేనేజర్‌గా శంతను నియమితులయ్యారు.ఇందుకు సంబంధించిన విషయాన్ని తెలియజేస్తూ శంతను లింక్డిన్‌లో పోస్ట్ చేస్తూ, ఆనందం వ్యక్తం చేశారు. టాటా మోటార్స్ ప్లాంట్ నుండి తెలుపు రంగు చొక్కా, నేవీ బ్లూ ప్యాంట్‌లో తన తండ్రి నడుచుకుంటూ ఇంటికి వచ్చేవారని, ఆ సమయంలో తాను ఆయన కోసం ఎదురుచూస్తూ కిటికీలో నుండి చూసేవాడినని శంతను పేర్కొన్నారు. ఇప్పుడు నేను కూడా అలా నడిచొచ్చే రోజులు వచ్చాయని రాసుకొచ్చారు.టాటా ట్రస్ట్‌లో పిన్న వయస్కుడైన శంతను 2018 నుండి రతన్ టాటాకు అసిస్టెంట్‌గా వ్యవహరించాడు. వీరిద్దరికి మంచి అనుబంధం ఏర్పడింది.

# ఓటీటీలోకి 'గేమ్‌ఛేంజర్'..




గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ప్రముఖ దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో వచ్చిన మూవీ 'గేమ్ ఛేంజర్'. ఈ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేస్తోంది. ఈ నెల 7 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుందని అమెజాన్ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. కాగా, మూవీ విడుదలైన 28 రోజుల్లోనే ఓటీటీలోకి రానుండటం గమనార్హం. కాగా, ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్ నందన్, అప్పన్న పాత్రల్లో రామ్ చరణ్ అదరగొట్టారు. చరణ్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఇక చెర్రీకి జోడిగా బాలీవుడ్ నటి కియారా అద్వానీ నటించిన ఈ సినిమాను శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించగా.. సముద్రఖని, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు.



# పవర్‌ఫుల్ లుక్‌లో కీర్తి సురేష్ 'అక్క'

ఎవరిలో అయినా మార్పునేది సహజం. కెరీర్లో ఛాన్సుల కోసం చాలా మంది హీరోలు, హీరోయిన్లు తమను తాము మార్చుకుంటూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తుంటారు. అయితే ఆ మార్పులు కొన్నిసార్లు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తాయి. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా తన కెరీర్లో అలాంటి మార్పే చేసింది. ఇంతవరకు క్యూట్ హీరోయిన్ గా కనిపించిన కీర్తి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. బాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చాక కీర్తి పూర్తిగా గ్లామరస్ హీరోయినైపోయింది. రీసెంట్ గా బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కీర్తికి ఆ సినిమా పెద్దగా విజయాన్ని ఇవ్వలేకపోయింది. ఇప్పుడు కీర్తి బాలీవుడ్ లో మొదటిసారి డిఫరెంట్ గా, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. అమ్మడు ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ కోసం ఓ వెబ్ సిరీస్ చేసింది. అక్క అనే వెబ్ సిరీస్‌లో పవర్‌ఫుల్ రోల్ లో కీర్తి కనిపించనుంది. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ఎక్కడా ఎలాంటి క్లూ కానీ, అప్డేట్ కానీ ఇవ్వకుండా సడెన్ గా ఈ ప్రాజెక్టుని అనౌన్స్ చేసింది నెట్ ఫ్లిక్స్. నెట్ ఫ్లిక్స్ తాజాగా తమ నుంచి రాబోతున్న కొన్ని ప్రాజెక్టులకు సంబంధించిన అప్డేట్స్ ఇవ్వగా అందులో కీర్తి సురేష్ అక్క ప్రాజెక్టు కూడా ఒకటిగా ఉంది. అక్క ప్రాజెక్టుని అనౌన్స్ చేస్తూ ఫస్ట్ లుక్ అంటూ ఓ గ్లింప్స్ ను రిలీజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ధర్మ రాజ్ శెట్టి ఈ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నాడు. గ్లింప్స్ చూస్తుంటే కీర్తి సురేష్ ఈ సిరీస్‌లో నెక్స్ట్ లెవెల్లో మెప్పించడం ఖాయమనిపిస్తుంది. అక్క అనే పవర్ కోసం కీర్తి సురేష్, రాధికా ఆప్టే మధ్య వార్ జరిగేలా ఉంది. అక్క సిరీస్ మొత్తం ఆడ సామ్రాజ్యమే అన్నట్టుగా గ్లింప్స్ చూస్తుంటే అర్థమవుతుంది. గోల్డ్ స్మగ్లింగ్, ఆయుధాల అక్రమ రవాణా ప్రధానంగా తెరకెక్కనున్న ఈ గ్యాంగ్‌స్టర్ సిరీస్ ఎంగేజింగ్ డ్రామాలాగా అనిపిస్తుంది. ఈ గ్లింప్స్ లో కీర్తి లుక్స్, నడక, నడవడిక అన్నీ చాలా కొత్తగా ఉంటూనే ఇంప్రెస్ చేసేలా ఉన్నాయి. కీర్తి కళ్లలో ఆ పొగరు కూడా కనిపిస్తుంది. మరి అక్క తో అయినా కీర్తి బాలీవుడ్ లో హిట్ అందుకుంటుందేమో చూడాలి.

# సందీప్ రెడ్డి వంగా ఆఫీసులో
# మెగాస్టార్ ఫొటో.. నెట్టింట వైరల్






'అర్జున్ రెడ్డి' మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టినీ ఆకర్షించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. ఆ తర్వాత చేసిన రెండో సినిమా 'యానిమల్'తో దేశవ్యాప్తంగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక సందీప్ మెగాస్టార్ చిరంజీవి అభిమాని అనే విషయం తెలిసిందే. తాజాగా ఈ దర్శకుడు తన ఆఫీస్ తాలూకు ఫొటో ఒకటి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. అందులో మెగాస్టార్ ఫొటోఫ్రేమ్ కనిపించింది. ఇక ఈ పోస్టుకు ఆయన 'భద్రకాళి ఆఫీస్' అనే క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా పోస్టు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. దీంతో ఈ పోస్టును షేర్ చేస్తూ మెగాభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో ఒక సినిమా వస్తే చూడాలని ఉందంటూ కామెంట్ చేస్తున్నారు. కాగా, సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో స్పిరిట్ మూవీ కోసం సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ చిత్రం షూటింగ్ మొదలు కానుందని సమాచారం. మరోవైపు చిరంజీవి కూడా వరుస సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం 'విశ్వంభర'తో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత శ్రీకాంత్ ఓదెలతో మరో మూవీ చేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన కూడా వచ్చింది. దీని తర్వాత అనిల్ రావిపూడితో చిరు సినిమా చేస్తారని టాక్.

# శర్వా కోసం సీనియర్ హీరో.. సాలిడ్ రెమ్యునరేషన్!





టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ వరుస సినిమాల్లో నటిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా డైరెక్టర్ అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నారు. లూజర్ సిరీస్ తో మంచి గుర్తింపు సంపాదించుకున్న అభిలాష్.. ఇంట్రెస్టింగ్ స్టోరీతో రేసింగ్ బ్యాక్ డ్రాప్ తో శర్వానంద్ మూవీ రూపొందిస్తున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. టైటిల్ ను జానీ అని ఫిక్స్ చేసినట్లు కొద్దిరోజులుగా టాక్ వినిపిస్తుండగా.. త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారని తెలుస్తోంది. మాళవికా నాయర్ హీరోయన్ గా నటిస్తుండగా.. ప్రెస్టీయస్ బ్యానర్ యూవీ క్రియేషన్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఇప్పటికే ఆ బ్యానర్ పై శర్వా.. రన్ రాజా రన్, ఎక్స్ ప్రెస్ రాజా, మహానుభావుడు వంటి చిత్రాలు చేశారు. అయితే శర్వా-అభిలాష్ కాంబోలో వస్తున్న సినిమాలో సీనియర్ నటుడు రాజశేఖర్ నటిస్తున్నట్లు ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. పవర్ ఫుల్ పాత్రలో ఆయన నటిస్తున్నారని, ఇప్పటికే షూటింగ్ లో కూడా పాల్గొన్నట్లు కొద్ది రోజుల క్రితం టాక్ వినిపించింది. రాజశేఖర్ ఇమేజ్ కు తగ్గట్టు పాత్రను డైరెక్టర్ మలిచినట్లు తెలుస్తోంది. సినిమాలో శర్వానంద్ తండ్రి రోల్ లో రాజశేఖర్ కనిపించనున్నట్లు సమాచారం. స్టైలిష్ గా రోల్ ఉండనుందని టాక్. అయితే తన పాత్రకు గాను ఆయన భారీ పారితోషికం అందుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు 3 కోట్ల రేంజ్ లో రెమ్యునరేషన్ సొంతం చేసుకున్నారని టాక్ వస్తోంది. ఆ పాత్రకు కూడా ఆయన తక్కువ డేస్ లో షూటింగ్ లో పాల్గొంటున్నట్లు టాక్.¯ అయితే ఫామ్ లో లేకపోయినా కూడా రాజశేఖర్ కు సాలిడ్ రెమ్యునరేషన్ అందిందని చెప్పాలి. సోలోగా అనేక సినిమాలు చేసిన ఆయన.. హిట్ అందుకుని చాలా కాలం అయింది. గోరింటాకు తర్వాత ఆయన విజయం సొంతం చేసుకున్నట్లు దాఖలాలు లేవు. వివిధ సినిమాల్లో లీడ్ రోల్స్ పోషించినా.. మెప్పించలేకపోయారు. ఆమధ్య శేఖర్ మూవీతో వచ్చి సక్సెస్ అందుకుంటారని అంతా అంచనా వేశారు. కానీ మూవీ కూడా తీవ్రంగా నిరాశపరిచింది. గత ఏడాది నితిన్ ఎక్స్ ట్రా ఆర్డినరీ మూవీలో నటించినా.. ఆ సినిమా కూడా ఫ్లాప్ గా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు శర్వానంద్ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్న ఆయన.. ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

# జీక్యూ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీపై సామ్ ది రూలర్

సమంత రూత్ ప్రభు.. ది స్టన్నర్ .. రెబల్ లేడీ కా బాప్.. ఆ బాడీ లాంగ్వేజ్ లో బాస్ వైబ్స్ చూశాక యూత్ ఇలాంటి కాంప్లిమెంట్లతో విరుచుకుపడుతున్నారు. హాలీవుడ్ బాలీవుడ్ టాలీవుడ్ సరిహద్దులే లేవ్ ఇప్పుడు. అన్ని హద్దులు చెరిగిపోయాక అందుకు తగ్గట్టే ఇప్పుడు స్టార్లు మారాల్సిన సన్నివేశం కనిపిస్తోంది. లైమ్ లైట్ లో నిలబడాలంటే ప్రతిసారీ ఏదో ఒక యూనిక్ లుక్ తో అభిమానుల ముందుకు రావాలి. దానికోసం సాహసోపేతమైన ఫ్యాషన్ సెన్స్ ని , స్టైల్ కంటెంట్ ని అడాప్ట్ చేసుకోవాలి. ఇలాంటి విషయాల్లో టాలీవుడ్ క్వీన్ సమంత ఎప్పుడూ ముందుంటుంది. బాలీవుడ్ క్వీన్ కంగన, అనుష్క శర్మ, సోనమ్ కపూర్ వంటి సీనియర్ ఫ్యాషన్ ఐకన్స్ స్టైలింగ్ అండ్ సెన్స్ పరంగా అసాధారణ ప్రయోగాలు చేసారు. వీళ్ల బాటలోనే సమంత టాలీవుడ్ లో తనకంటూ ఓ యూనిక్ స్టైల్, ఫ్యాషన్ సెన్స్ ఉన్నాయని నిరూపించారు. సౌత్ ఫ్యాషనిస్టాగా ఇప్పటికే నిరూపించిన సమంత ఇప్పుడు కొత్త లుక్ తో హృదయాలను కొల్లగొడుతోంది. ప్రఖ్యాత జీక్యూ ఇండియా మ్యాగజైన్ కవర్ పేజీపై సమంత కొత్త లుక్ ఇప్పుడు యువతరంలో హాట్ టాపిక్ గా మారింది. సమంత బాస్ లేడీ వైబ్స్ ని మించి రెబలియన్ యాటిట్యూడ్ ని ఈ ఫోటోషూట్ ఎలివేట్ చేసింది.హాలీవుడ్ క్వీన్స్ మర్లిన్ మన్రో, ఎలిజబెత్ టేలర్ లోని ప్రయోగాత్మకత ఇప్పుడు సమంతలోకి ప్రవహించింది అంటే అది ఏమంత అతిశయోక్తి కాదు. తన కెరీర్ ఎంపికలు, ఛాయిస్‌లకు అనుగుణంగా తన రూపురేఖల్ని కూడా మార్చుకునేందుకు సమంత చేస్తున్న ఈ ప్రయత్నం కచ్చితంగా అడ్వాన్స్ డ్ థింకింగ్ అని అంగీకరించాలి. సామ్ ఎంపిక చేసుకున్న యూనిక్ హెయిర్ స్టైల్ యూత్ కి స్ఫూర్తిగా మారుతుంది. చాలా మంది నా పాత్రలతో సంబంధం కలిగి ఉంటారు.. ఎందుకంటే వారు నాలో తమలో ఒక భాగాన్ని చూస్తారు%--% అంటూ జీక్యూతో ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించింది సమంత.




# ఐటి కార్యాలయానికి దిల్ రాజు



ఎఫ్ డిసి చైర్మెన్, నిర్మాత దిల్ రాజు ఐటి కార్యాలయానికి వెళ్లారు. గత వారం దిల్ రాజు ఇంట్లో నాలుగు రోజుల పాటు ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం వ్యాపారాలకు సంబంధించిన వివరాలు తీసుకరావాలని దిల్ రాజుకు నోటీసులు పంపారు. సినిమాల నిర్మాణం, ఎగ్జిబిషన్ లాభాల వ్యవహారంపై ఐటి అధికారుల ఆరా తీశారు. జనవరి 21న శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఐటి సోదాలు అనేది కామన్.. అకౌంట్ బుక్స్ చెక్ చేసి స్టేట్‌మెంట్ తీసుకున్నారని, మా ఇంట్లో రూ.20 లక్షల లోపే డబ్బులు ఉన్నాయని టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు గతంలో తెలిపిన విషయం విధితమే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613